Members who have not registered their email addresses with the Company/Company's RTA, can get the same registered and obtain a copy of the Notice of 23rd AGM of the Company along with the Annual Report for FY 2025-26 and/or login credentials for joining the AGM through VC/OAVM facility including e-voting, in case equity shares are held in physical mode, please provide Folio No., Name of member, scanned copy of the share certificate (front and back), PAN (self-attested scanned copy of PAN card), AADHAAR (self-attested scanned copy of Aadhaar Card) by email to the Company's RTA at investor@bigshareonline.com or refer to the FAQs available on NSDL website or Company's email address at s.smita@emapartners.in.

Members holding shares in the dematerialized form are requested to register/update their email addresses with the relevant Depository Participants.

Along with the above details, for registering the Bank Account details:

Name and Branch of the Bank, Bank Account Type, Bank Account Number, MICR Code, IFSC Code and Scan copy of the cancelled cheque bearing all the above details for authentication.

In case of any other query, members may contact the RTA, Bigshare Services Private Limited at investor@bigshareonline.com or write to the Company at s.smita@emapartners.in.

For and on behalf of
EMA Partners India Limited
Sd/-
Smita Singh
Company Secretary &
Compliance Officer

Date: September 4, 2026
Place: Mumbai

LOTUS CHOCOLATE COMPANY LIMITED

Regd. Office: Pranava One, 6th Floor, 6-5-654, Punjagutta Road, Raj Bhavan Quarters Colony, Somajiguda, Hyderabad, Nampally, Telangana - 500082
Tel: 1800-425-3949; **Email**: investors@lotuschocolate.com;
Website: www.lotuschocolate.com;
CIN: L15200TG1988PLC009111

NOTICE FOR THE ATTENTION OF MEMBERS OF THE COMPANY THIRTY-SEVENTH ANNUAL GENERAL MEETING AND INFORMATION ON E-VOTING

Notice calling the Thirty-Seventh Annual General Meeting ("**AGM**") of the Company, scheduled to be held in compliance with applicable circulars issued by the Ministry of Corporate Affairs and the Securities and Exchange Board of India, through Video Conferencing ("**VC**") / Other Audio Visual Means ("**OAVM**") on **Friday, September 25, 2026 at 12.30 p.m. (IST)**, and the audited financial statement for the financial year 2025-26, along with Board's Report, Auditors' Report and other documents required to be attached thereto, have been sent on **September 03, 2026**, electronically, to the members of the Company. Further, a letter providing the web-link, including the exact path, where the Annual Report and the Notice of the AGM for the financial year 2025-26 is available, has been sent to those members whose e-mail address is not registered with the Company / KFin Technologies Limited ("**KFinTech**"), Company's Registrar and Share Transfer Agent / Depository Participant(s) / Depositories. The Notice of the AGM and the aforesaid documents are available on the Company's website at **www.lotuschocolate.com**, on the website of the Stock Exchange, i.e. BSE Limited at **www.bseindia.com**, and on the website of KFinTech at **https://evoting.kfintech.com**.

The documents referred to in the Notice of the AGM are available electronically for inspection, on all working days, by the Members from the date of circulation of the Notice of the AGM. Members seeking to inspect such documents can send an e-mail to **investors@lotuschocolate.com** mentioning his / her / its folio number / DP ID and Client ID.

Remote e-voting and e-voting during AGM:

The Company is providing to its members, facility to exercise their right to vote on resolutions proposed to be passed at AGM by electronic means ("**e-voting**"). Members may cast their votes remotely on the dates mentioned herein below ("**remote e-voting**"). The Company has engaged the services of KFinTech as the agency to provide e-voting facility.

Information and instructions comprising manner of voting, including voting remotely by members holding shares in dematerialised mode, physical mode and for members who have not registered their email address, has been provided in the Notice of the AGM. The manner in which (a) persons who become Members of the Company after despatch of the Notice of the AGM and holding shares as on the Cut-off Date (mentioned herein); (b) members who have forgotten the User ID and Password, can obtain / generate the User ID and Password, has also been provided in the Notice of the AGM.

The remote e-voting facility will be available during the following voting period:

Commencement of remote e-voting: **09:00 a.m. (IST) on Sunday, September 20, 2026**

End of remote e-voting: **5:00 p.m. (IST) on Thursday, September 24, 2026**

The remote e-voting will not be allowed beyond the aforesaid date and time and the remote e-voting module shall be forthwith disabled by KFinTech upon expiry of the aforesaid period.

Members attending the AGM who have not cast vote(s) by remote e-voting will be able to vote electronically ("**Insta Poll**") at the AGM.

Only a person, whose name is recorded as on the Cut-off Date, i.e., Friday, September 18, 2026, in the Register of Members / Register of Beneficial Owners maintained by the Depositories, shall be entitled to avail the facility of remote e-voting or voting through Insta Poll.

Manner of registering / updating e-mail address:

(a) Members holding shares in physical mode, who have not registered / updated their email address with the Company, are requested to register / update their e-mail address by submitting Form ISR-1 (available on the website of the Company at **www.lotuschocolate.com**) duly filled and signed along with requisite supporting documents to KFinTech at Unit: Lotus Chocolate Company Limited, Selenium Tower B, Plot 31-32, Gachibowli, Financial District, Nanakramguda, Hyderabad - 500 032, Telangana.

(b) Members holding shares in dematerialised mode, who have not registered / updated their e-mail address with their Depository Participant(s), are requested to register / update their email address with the Depository Participant(s) where they maintain their demat accounts.

In case of any query pertaining to e-voting, members may refer to the "Help" and "FAQs" sections / E-voting user manual available through a dropdown menu in the "Downloads" section of KFinTech's website for e-voting: **https://evoting.kfintech.com**.

Members are requested to note the following contact details for addressing queries / matters relating to e-voting, if any:

Mr. V. Balakrishnan, Vice President
KFin Technologies Limited
(Unit: Lotus Chocolate Company Limited)
Selenium Tower B, Plot 31-32, Gachibowli, Financial District, Nanakramguda,
Hyderabad 500 032, Telangana
E-mail: evoting.lotus@kfintech.com
Toll-free No.: 1800 309 4001
(from 9.00 a.m. (IST) to 6.00 p.m. (IST) on all working days)

JOINING THE AGM THROUGH VC/ OAVM:

Members will be able to attend the AGM through VC / OAVM, through JioEvents, at https://jioevents.jio.com/lotuschocolateagm/. The information about login credentials to be used and the steps to be followed for attending the AGM are explained in the Note no. 9 of the Notice of AGM. Members who have cast their vote(s) by remote e-voting may also attend the AGM but shall not be entitled to cast their vote(s) again at the AGM.

By order of the Board of Directors

Sd/-
Utsav Saini
Company Secretary and Compliance Officer

Place: Hyderabad
Date: September 04, 2026

MEDICAMEN BIOTECH LIMITED

Regd. Office: 1506, Chiranjiv Tower, 43, Nehru Place, New Delhi, India, 110019
Website: www.medicamen.com; Email: cs@medicamen.com
CIN: L74899DL1993PLC056594 Tel.: 011-47589500

NOTICE OF THE 33rd ANNUAL GENERAL MEETING (AGM) AND REMOTE E- VOTING

NOTICE Is hereby given that the Thirty Third (33rd) Annual General Meeting ('AGM') of the Members of Medicamen Biotech Limited ('Company') will be held on Saturday, September 26, 2026 at 12.00 Noon (IST) through Video Conferencing/Other Audio Visual Means ("VC/OAVM"). In compliance with applicable provisions of the Companies Act, 2013 ('Act') and SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulations, 2015 ('Listing Regulations') and circulars issued thereunder, to transact the business(es) as set out in the Notice convening the 33rd AGM ('AGM Notice'). Members attending the AGM through VC/OAVM shall be reckoned for the purpose of quorum under Section 103 of the Act.

The Dividend of Re.1.00/- per equity share of face value of Re.10/- each recommended by the Board, and if approved by the members at the ensuing AGM, will be credited/dispatched within 30 days from the date of Annual General Meeting to the eligible members, whose names appeared in the Register of Members/list of Beneficial Owners at the close of working hours on September 19, 2026 ("Record Date"), as per the details available with Company's RTA and/or famished by the depositories for this purpose.

In accordance with General Circular No. 20/2020 dated May 5, 2020 read with subsequent circulars issued in this regard, the latest being Circular No 03/ 2025 dated September 22, 2025 issued by the Ministry of Corporate Affairs ('MCA') and in compliance with Regulation 36 of the Listing Regulations and SEBI Master Circular No. HO/49/14/14(7)2025-CFD-POD2/I/3762/2026 dated January 30, 2026, the AGM Notice along with the Integrated Annual Report for FY 2025-26 ('Integrated Annual Report') has been sent through electronic mode only to those members whose email IDs are registered with the Company/Registrar to an issue and Share Transfer Agent ('RTA')/Depository Participant ('DP'). The emailing of AGM Notice to all members has been completed on September 03, 2026. Additionally, the Company has also sent letters providing the web link, including the exact path of Annual Report to those Members whose email address is not registered with the Company/DP in accordance with Regulation 36(1)(b) of Listing Regulations. The aforesaid documents are also available on the Company's website at www.medicamen.com, website of Stock Exchanges i.e. BSE Limited at www.bseindia.com, National Stock Exchange of India Limited at www.nseindia.com and on the website of RTA of the Company i.e MUFG Intime India Private Limited (Formerly Link Intime India Private Limited) at https://instameet.in.mpms.mufg.com/.

Members who have not registered their email IDs, are requested to register the same for receiving all communications including Integrated Annual Report, Notices etc. from the Company electronically as per process mentioned below:

1. Members holding equity shares of the Company in demat form are requested to approach their respective DP and follows the process advised by DP.
2. Members holding equity shares of the Company in physical form may submit the details prescribed Form ISR-1 and other relevant Forms with Company's RTA i.e MUFG Intime India Private Limited (Formerly Link Intime India Private Limited). Members may download the prescribed forms from the RTA's website at https://instameet.in.mpms.mufg.com/.

In compliance with provisions of Section 108 of the Act read with Rule 20 of the Companies (Management and Administration) Rules, 2014, Secretarial Standards on General Meetings issued by the Institute of Company Secretaries of India and Regulation 44 of the Listing Regulations, as amended, read with the circulars issued on time to time, the members will be provided with the facility (prior AGM) and e-voting facility (at the AGM), on all the resolutions set forth in AGM Notice

ఆయుధాల గల్లంతుపై ముమ్మర దర్యాప్తు

● కానరాని పురోగతి ● పోలీసులకు సవాల్‌గా మారిన కేసు ● 800 సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలన ● తాజాగా ఆర్మీ కాంపౌండ్ సమీపంలో డిటోనేటర్ల కలకలం ● పాత బకెట్‌లో 160 ఎలక్ట్రికల్ డిటోనేటర్ల గుర్తింపు ● రంగంలోకి బాంబ్ డిస్పోజల్ టీమ్



హైదరాబాద్,ఆంధ్రప్రభ క్రైం బ్యూరో: సికింద్రాబాద్ ఆర్మీ కాంపౌండ్‌లో ఆయుధాల చోరీ కేసు పోలీసులకు సవాల్‌గా మారింది. ఈ కేసులో దాదాపు 20మంది అనుమానితులను ప్రశ్నించినప్పటికీ ఎలాంటి ఆధారాలు లభించలేదని విచారణాధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారం పై 10 పోలీసులు బృందాలు గడచిన రెండు రోజులుగా దాదాపు 800 సీసీ కెమెరాలకు సంబంధించిన ఫుటేజీలను పరిశీలించినట్లు తెలుస్తోంది. అందులో వారికి ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు. ముఖ్యంగా చోరీ ఘటన జరిగిన రోజు నుంచి మరునాటి వరకు ఆర్మీ క్యాంపులోకి ఎవరెవరు ప్రవేశించారనే దానిపై దర్యాప్తు సాగిస్తున్నారు.

ఎలక్ట్రికల్ డిటోనేటర్ల కలకలం

సికింద్రాబాద్ మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ క్యాంపు సమీపంలో డిటోనేటర్లు కలకలం రేపాయి. గోల్ఫ్ ఎన్‌క్లేవ్ వెంచర్ సమీపంలోనిఫైరింగ్ రేంజ్‌వెనుక గోడ వద్ద అనుమానా స్పదంగా కనిపించిన ఓ ప్లాస్టిక్ బకెట్‌ను గుర్తించిన ఆర్మీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకు న్న పోలీసులు లేత ఆకుపచ్చ రంగు ప్లాస్టిక్ బకెట్‌లో మొత్తం 8 బండిల్స్‌లో 160 ఎలక్ట్రిక ల్ డిటోనే టర్లు ఉన్నట్లు గుర్తించి మల్కాజి గిరి బాంబ్ డిస్పోజల్ టీమ్‌ను రంగంలోకి దింపారు. వారు డాగ్ రుద్రతో కలిసి ఆర్మీ కాంపౌండ్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిం చారు. డిటోనేటర్లు అక్కడికి ఎలా వచ్చాయి? వాటిని ఎవరు తీసుకొ చ్చి అక్కడ ఉంచారు? వాటిని ఏదైనా నిర్మాణం లేదా ఇతర అవసరాల కోసం వినియోగించేందుకు తీసుకొచ్చారా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఒక్కో బండిల్‌లో 20 డిటోనేటర్లు ఉన్నాయని, వీటి మొత్తం విలువ సుమారు రూ.32 వేల వరకు ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నా రు. ఇదిలావుం డగా ఆర్మీ క్యాంపు, ఫైరింగ్ రేంజ్ సమీపంలో డిటోనేటర్లు లభించడంతో పోలీసులు ఈ ఘటనను అటు పోలీసులు ఇటు ఆర్మీ ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకు న్నారు. వాటిపై దర్యాప్తు సాగిస్తున్నారు.

అంతర్గత విచారణ షురూ

మద్రాస్ రెజిమెంట్‌లో జరిగిన ఆయుధాల చోరీ కేసులో ఆర్మీ కాపౌండ్‌లో దీర్ఘకాలికంగా పనిచేసిన వారి పాత్రపై ఆర్మీ అధికారులు అంతర్గత విచారణ చేపడుతున్నట్లు సమాచారం. నాలుగు గేట్లను దాటుకుని కొత్త వ్యక్తులు ఆయుధాలను చోరీ చేసే సాహసం చేయరని అధికారులు తేల్చిచెబుతున్నారు. పదుల సంఖ్యలో సైనికుల కాపలా మధ్య ఉన్న ఆయుధాలు బయటికి వెళ్లడం సాధారణ వ్యక్తుల వల్ల కాదని, ఇందులో సైనికులు, ఆర్మీ కాంపౌండ్ సిబ్బంది సహకారం ఉండొచ్చని అటు ఆర్మీ ఉన్నతాధికారులు, ఇటు పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడ భద్రతా విధులు నిర్వహించే సిబ్బంది గత చరిత్రపై నిఘా సారిస్తున్నారు. మూడంచెల భద్రత కలిగిన ప్రాంతంలో తాళాలు పగులగొట్టి 4 ఏకే-203, అసాల్ట్ రైఫిల్స్, ఒక ఇన్సాస్ రైఫిల్, 6 పిస్టల్స్, ఒక సివిలియన్ పిస్టల్‌తో పాటు 21 మ్యాగజైన్లు, 1,800లకు పైగా తూటాలు, ఒక నైట్ విజన్ బైనాక్యులర్‌ను దుండగులు ఎత్తుకెళ్లడం వెనుక ఇంటి దొంగల పాత్రపై లోతుగా విచారణ చేపడుతున్నారు. గత నెల 30వ తేదీ సాయం త్రం 6 గంటల వరకు భద్రత రికార్డుల్లో సరిగ్గా ఉన్న ఆయుధాలు, మరుసటి రోజు ఉదయం 7:50 గంటలకు తనిఖీ చేసేసరికి ఎలా మాయమ య్యాయన్నది అంతుచిక్క డం లేదు. సంబంధిత అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకునేందుకు సమాయత్తమౌ తున్నారు. కాగా ఆయుధాలు చోరీ జరిగిన రోజు కురిసిన వర్షం కారణంగా ఆయుధాల గది వద్ద ఏం జరుగుతోందో కనిపించలేదని అక్కడి భద్రతా సిబ్బంది విచారణలో వెల్లడించారు. ముఖ్యం గా ఆయుధా లుంచిన రూమ్ తలుపులు తమ కంటిచూపునకు అందే దూరంలో లేకపోవ డం వల్లనే గమనించలేదని సెంట్రీలు చెబుతున్నారు.

దీనిపై పోలీసులు, ఆర్మీ అధికారులు లోతుగా విచారణ జరుపుతున్నారు. చోరీ అయిన ఆయుధాలు సంఘవిద్రోహ శక్తుల చేతుల్లో పడితే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయన్న ఉద్దేశంతో ఒక్క ఆధారాన్నీ వదలకుండా అన్ని కోణాలలో దర్యాప్తు సాగిస్తు న్నారు. ఇప్పటి వరకు జరిగిన విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా దుండగులు ఏయే ఆయుధాలు చోరీ చేశారో వాటికి తగ్గ తూటాలనే ఎత్తుకెళ్లినట్లు ఆర్మీ అధికారులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా ఈ ఘటనలో హనీ ట్రాప్ కోణంలోనూ దర్యాప్తు సాగుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు.

123 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5న 2026 సంవత్సరానికి గాను రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రకటించింది. విద్యా రంగంలో విశేష సేవలు అందించిన మొత్తం-123 మంది-ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లను ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పురస్కారాలకు ఎంపికైన వారిలో పాఠశాల విద్యాశాఖ నుంచి 52 మంది, ఇంటర్మీడియట్ విద్య నుంచి 11 మంది, సాంకేతిక విద్యా విభాగం నుంచి ముగ్గురు, వివిధ విశ్వవిద్యాలయాల నుంచి 28 మంది, అనుబంధ కళాశాలల నుంచి 29 మంది ఉన్నారు. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఈ మేరకుజీ ఓ విడుదల చేశారు. రాష్ట్రస్థాయి కమిటీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ ఎంపిక జరిగినట్లు ప్రభుత్వం పేర్కొంది. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 5వ తేదీన కొడంగల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులం దరూ 5న ఉదయం 8:00 గంటలకు వేదిక వద్దకు చేరుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఆదేశించారు. అవార్డు గ్రహీతలకు సమాచారం అందించి, వారు సకాలంలో కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలని అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

ఏసీబీ వలలో ఎఫ్‌బీవో

ఆళ్లపల్లి, (భద్రాద్రి) ఆంధ్రప్రభ: మండలపరిధి రామంజిగూడెం గ్రామానికి చెందిన గోగుల ప్రశాంత్ అనే పోడు రైతు భూమిలోని ట్రెంచ్ కొట్టకుండా ఆపేందుకు 30వేల రూపాయలను కాచనపల్లి రేంజ్ కార్యాలయం రామంజిగూడెం వలసల్లా బీట్లలోని విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ బీట్ అధికారి భానోత్ రవికుమార్ రూ.30 వేలు లంచం అడిగినట్లు రైతు గొగ్గల ప్రశాంత్ తెలిపారని ఏసీబీ డిఎస్పీ వై.రమేష్ తెలిపారు. చేసేదేమిలేక డబ్బులివ్వలేక ఏసీబీని ఆశ్రయించాడు., రైతుకు న్యాయం చేయాలని, వారిపక్షాన నిలబడాలని భరోసా కల్పించి, గురువారం ఆళ్లపల్లి మండలానికి వచ్చారు. అదే గ్రామానికి చెందిన పఠాన్ సాధిక్ అనే వ్యక్తి మధ్యవర్తిత్వంతో రూ. 30వేలను లంచాన్ని ఫారెస్ట్ అధికారి బానోతు రవికుమార్, సాధిక్ ఇంటి వద్ద తీసుకుంటుండగా మెరుపు దాడిచేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొవడంతో ఏసీబీ అధికారులకు చిక్కారు.

మాజీ డీఎస్పీ భీమ్‌రెడ్డిపై ఈడీ కేసు

● రూ. 150 కోట్ల ఆస్తులపై ఆరా..! ● ఏసీబీ కేసు ఆధారంగా విచారణ ● మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు



హైదరాబాద్,ఆంధ్రప్రభ క్రైం బ్యూరో: ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సస్పెన్షన్‌కు గురైన డీఎస్పీ భీమ్‌రెడ్డిపై ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. ఏసీబీ కేసు ఆధారంగా దాదాపు రూ. 150 కోట్ల నగదు లావాదేవీలలో మనీలాండరింగ్ జరిగిందన్న కోణంలో ఈడీ దర్యాప్తు వేగవంతం చేసింది. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఇటీవల డీఎస్పీ భీమ్‌రెడ్డిని ఏసీబీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో భీమ్‌రెడ్డి,ఆయన బినామీలకు సంబం ధించి అస్తుల పత్రాలపై ఈడీ మరోసారి విచారణ చేపడుతోంది. భీమ్‌రెడ్డి అక్రమార్జన రూ.150 కోట్ల విలువైన ఆస్తులలో బినామీల పేర్లుతో 20కి పైగా స్థిర,చరాస్తులలో మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారుల ప్రాథమిక విచారణలో తేలింది.

భారీగా బినామీ ఆస్తులు

హైదరాబాద్ నగరంలోని మణికొండ, గచ్చిబౌలి, తెల్లాపూర్, పటాన్‌చెరు, నాగోలు, మోమినేపేట్ అలాగే జహీరాబాద్, కర్ణాటకలోని బెంగళూరులోని బీమ్‌రెడ్డి ఆస్తులపై ఈడీ విచారణ చేపడుతోంది. మాజీ డీఎస్పీ అవినీతి ద్వారా ఆర్జించిన మొత్తాలలో మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు. భీమి రెడ్డినివాసముంటున్న విల్లాను 2024లో రూ.4.5 కోట్లతో కొనుగోలు చేసినప్పటికీ ఇంకా ఎందుకు రిజిస్ట్రేషన్ పూర్తి కాకపోవడంపై ఈడీ ఆరా తీస్తోంది. గచ్చిబౌలి జయభేరి పైన్ వ్యాలీలోని 3400 చదరపు అడుగుల క్రాంతి సియోన్ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌ను బినామీ విష్ణువర్ధన్ రెడ్డి పేరుతో కొనుగోలు చేయించడంలో మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ కీలక ఆధారాలు సేకరించింది. 2023లో పటాన్‌చెరు డీఎస్పీగా పని చేస్తున్న భీమ్‌రెడ్డి ఆ సమయంలో ముత్తంగిలో రెండు ఇళ్లు కొనుగోలు చేసి బినామీ ఇంద్రకరణ్‌రెడ్డి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఈడీ విచారణలో తేలింది. ఆయన ఉపయోగిస్తున్న కారు 2007లో గచ్చిబౌలి బిలికానగర్‌లోని 244 గజాల ప్లాటును తన తండ్రి పేరుతో కొనుగోలు చేయించి, 2010లో గిఫ్ట్ సెటిల్‌మెంట్ ద్వారా తిరిగి తన పేరుకు మార్చుకోవడంపైనా ఈడీ విచారణ సాగుతోంది. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖ బినామీ ప్రొహిబిషన్ యూనిట్ కూడా భీమ్‌రెడ్డిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతోంది. ఈడీ దర్యాప్తు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో, త్వరలోనే భీమ్‌రెడ్డితో పాటు ఆయన బినామీలకు కూడా ఈడీ అధికారులు విచారణ నిమిత్తం నోటీసులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

గంజాయి లేడీ డాన్ ఆస్తులపై ఈడీ ఎటాక్

● హైదరాబాద్‌లో ఏకకాలంలో 8 చోట్ల సోదాలు ● అక్రమ లావాదేవీలు, నగదు తరలింపుపై ఆరా..! ● మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు ● ఎక్సైజ్ కేసుల ఆధారంగా ఈడీ విచారణ



హైదరాబాద్,ఆంధ్రప్రభక్రైం బ్యూరో: హైదరాబాద్ నగరంలో గంజాయి డాన్ నీతూ భాయి నివాసంతో పాటు ఆమె బంధుమిత్రుల ఇళ్లలో ఈడీ అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ నగరంలోని ధూల్‌పేట్, మాదాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్ సహా నాలుగు ప్రాంతాల్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా గంజా యి డాన్ నీతూ భాయిపై గత 12 ఏళ్లుగా ఎక్సైజ్ శాఖ నమోదు చేసిన కేసులను ఆధారంగా ఈడీ అధికారు లు విచార ణ చేపడుతున్నారు. గంజాయి వ్యాపారం, నిధుల మళ్లింపు , ఆస్తుల సమీకరణ, ఆర్థిక లావాదేవీలో మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారుల ప్రాథమిక విచారణలో తేలింది. కాగా ఈడీ అధికారుల తనిఖీలలో గంజాయి డానుకు సంబంధిం చిన ఆస్తుల ను గుర్తించడంతో పాటు హవాలా రూపంలో మనీ లాండరింగ్‌కు సంబం ధించి కీలక ఆధారాలను ఈడీ అధికారులు సేకరించినట్లు సంబంధిత అధికారులు చెబుతు న్నారు. సోదాలలో లభించిన కీలక పత్రాలు, డిజిటల్ ఆధారాలు, బ్యాంకు లావాదేవీల వివరాలు, ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఇతర ఆర్థిక రికార్డులను అధికారులు పరిశీలిస్తున్నారు. ఇదిలా వుండగా ఇప్పటికే హైదరాబాద్ పోలీసులు పీడీ యాక్ట్ కూడా నమోదు చేసిన విషయం విదితమే.

జైలుకెళ్లి వచ్చినా ఆగని దందా

మత్తు పదార్థాల కేసులో పట్టుబడి జైలు పాలు అయినప్పటికీ గంజాయి దందా కొనసాగిస్తుం డటం తో గంజాయి డాన్ నీతూ భాయికి చెందిన కిరాణా షాప్‌ను అధికారులు కూల్చివేశారు. హైదరా బాద్ ఐటీ కారిడార్ పరిధిలోని నానక్‌రాం గూడా లోధా బస్తీలో కిరాణ దుకాణం కేంద్రంగా చేసుకొని ఐటి ఉద్యోగు లకు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు నీతూ బాయ్ పెద్ద ఎత్తున గంజాయి సరఫరా చేస్తూ పలుమా ర్లు ఆమె ఈగల్, నార్కొటిక్, టీఎస్ న్యాబ్, ఎక్సైజ్ పోలీసులకు పట్టుబ డిన విషయం విదిత మే.ఆమెపై పోలీసులు పీడీయాక్ట్ ప్రయో గించినప్పటికీ గంజాయి దందా కొనసాగి స్తూనే ఉందని స్థానికులు చెబు తున్నారు.

దక్షిణాదిలో 30 చోట్ల తనిఖీలు

నశా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఈడీ అధికారులు కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ పలు దక్షిణ ప్రాంతంలోని ఈడీ పరిధిలో మొత్తం 30 ప్రాంతాల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు.ఇందులో భాగంగా హైదరాబాద్ మహా నగరంలో గత 12 ఏళ్లుగా గంజాయి దందా చేస్తున్న నీతూభాయ్ అక్రమ సంపాదనతో పాటు మనీలాండరింగ్ జరిగిన ట్లు పక్కా సమాచారం మేరకు ఈడీ అధికారు లు సోదాలు నిర్వహించారు. ఈక్రమంలో నీతూభా మ్ గంజాయి అక్రమ విక్రయాల ద్వారా పెద్ద మొత్తం లో ఆర్థిక వ్యవహారాలు జరిగినట్లు ఈడీ అధికారులు అను మానిస్తున్నారు.

చేయి తడిపితేనే ప్లానింగ్!

● ఆదాయానికి మించి ఆస్తులు కూడగట్టిన వుయ్యాల సోమయ్య ● పక్కా సమాచారంతో ఏసీబీ దాడులు ● ఎనిమిది ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు ● రూ.3.54కోట్ల ఆస్తుల గుర్తింపు



సూర్యాపేట(అర్బన్), ఆంధ్రప్రభ: ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న కేసులో సూర్యాపేట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి వుయ్యాల సోమయ్యను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. సూర్యాపేటలోని ఆయన నివాసం, మున్సిపల్ కార్యాలయంతో పాటు హైదరాబాద్, మిర్యాలగూడ తదితర ప్రాంతాల్లో ఆయనకు, ఆయన బంధువులు, సహచరులకు సంబంధించిన మొత్తం 8 ప్రాంతాల్లో గురువారం ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. సూర్యాపేట మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎన్నో ఏళ్లుగా కీలకంగా వ్యవహ రించిన సోమయ్య పేరు జిల్లాలో సుపరిచితమే. వాటర్ సప్లై వర్కర్‌గా మున్సిపాలిటీలో చేరిన ఆయన, కొద్ది సంవత్సరాల్లోనే టౌన్ ప్లానింగ్ విభాగం లో చేరి, సూర్యాపేట మున్సిపాలిటీలో పట్టు సాధించా రు. గతంలో కొద్ది సంవత్సరాలు మిర్యాలగూడ మున్సిపాలిటీలో పనిచేసి, మళ్లీ సూర్యాపేట మున్సిపాలిటీకి బదిలీపై వచ్చారు. ప్రస్తుతం సూర్యాపేట మున్సిపాలిటీ, కోదాడ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా నిన్నటి వరకు విధులు నిర్వర్తిం చారు. భవన నిర్మాణ అనుమతులు, టౌన్ ప్లానింగ్ వ్యవహా ర్లాల్లో సోమ య్య వ్యవహారశైలిపై గతంలో పలుమా ర్లు ఫిర్యాదులు, విమర్శలు వచ్చాయి. చేతులు తడి పితేనే ఫైల్స్ క దులుతాయి, అనుమ తులు వస్తా యి, లేదంటే చెప్పులు అరిగేలా ఆఫీసులో చుట్టూ తిరగా ల్సిం దే అని సర్వత్రా ప్రచారంలో ఉంది.

రూ.3.54 కోట్ల ఆస్తులు గుర్తింపు

ఏసీబీ అధికారికంగా వెల్లడించిన వివరాల ప్రకారం. ఇప్పటివరకు సోమయ్యకు సంబంధించిన రూ.3,54,36,490 విలువైన ఆస్తులను గుర్తించారు. సూర్యాపేట జిల్లాలో 3 ఎకరాల 3 గుంటల వ్యవసాయ భూమి, సూర్యాపేట, హయత్‌నగర్ పరిధిలో 5 నివాస ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో జీ1, జీ2, జీ4 భవనాలతో పాటు పెంట్‌హౌస్, రెండు గ్రౌండ్‌ఫ్లోర్ ఇళ్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా సూర్యాపేట పరిధిలో 8 ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. సోదాల్లో 709 గ్రాముల బంగారు ఆభరణాలు, 1,750 గ్రాముల వెండి ఆభరణాలు లభించాయి. వీటి విలువ సుమారు రూ.20 లక్షలుగా అధికారులు అంచనా వేశారు. అలాగే రూ.4,63,990 నగదు, బ్యాంకు ఖాతాల్లో సుమారు రూ.13 లక్షల నిల్వ లు గుర్తిం చారు. సోమయ్యకు చెంది న రెండు నాలుగు చక్రాల వాహనాలు, మూడు ద్విచక్ర వాహనాలుకూడా గుర్తించారు. వీటివిలువసుమారు రూ.25.20 లక్షలుగా ఏసీబీ పేర్కొంది. ఇంట్లోని గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువుల విలువ మరో రూ.11 లక్షలుగా అంచనా వేశారు.

బంగారం తాకట్టు.. రూ.49 లక్షల రుణం

సోమయ్య బంగారాన్ని తాకట్టు పెట్టి బ్యాంకు ద్వారా సుమారు రూ.49 లక్షల గోల్డ్‌లోన్ పొందినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. సోదాల్లో లభించిన పత్రాలు, ఆస్తులు, బ్యాంకు లావాదేవీలపై మరింత విచారణకొనసాగుతోంది.కాగా ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సోమయ్యను ఏసీబీ అధికారు లు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హైదరా బాద్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టు ఎదుట హాజరుపరిచి న్యాయ రిమాండ్‌కు తరలించను న్నట్లు అధికారులు వెల్లడించారు.

దళిత వ్యతిరేక పార్టీ బీజేపీ



జగ్గారెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : దళిత వ్యతిరేకతను నిండా పునికిపుచ్చుకున్న పార్టీ బీజేపీ అని, గతంలో ఆ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న బంగారు లక్ష్మణ్‌ను అవమా నకర రీతిలో పదవిలోనుంచి దించిందని టీపీసీసీ వర్కింగ్ కమిటీ చైర్మన్ జగ్గారెడ్డి ఆరోపించా రు. ఎఐసీసీ అధ్యక్షుడు, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న వేదిక‌ను బీజేపీ నాయకులు శుద్ధి చేయడం ఆ పార్టీ దళిత వ్యతిరేక విధానానికి నిదర్శనమని మండిపడ్డారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోనియా కుటుంబానికి కుల,మతాలు లేవని, అన్ని వర్గాలను ఆదరిస్తారని చెప్పారు. ఖర్గేను రాహుల్, సోనియాగాంధీ ఎంతో గౌరవిస్తారని, కానీ, దళిత సామాజికవర్గానికి చెందని బంగారు లక్ష్మణ్‌ను అత్యంత అవమాన కరంగా, లక్ష రూపాయలు లంచం తీసుకున్నారని, తెహల్కా సంస్థతో స్టింగ్ ఆపరేషన్ చేయించి అవమానించి పదవి నుంచి తొలగించారని జగ్గారెడ్డి ఆరోపించారు. రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

2 దారులు.. 2 పార్టీలు

(మొదటిపేజీ తరువాయి)

తన బాధ్యతగా భావిస్తున్నట్లు రాజగోపాల్ పేర్కొన్నట్లు సమాచారం. ఇందుకోసం అవసరమైతే రాజకీయంగా దారి మార్చేందుకు కూడా సిద్ధమని సంకేతాలిచ్చినట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్‌లో కొనసాగేందుకే తొలి ప్రాధాన్యం

ప్రస్తుతానికి కాంగ్రెస్‌లోనే కొనసాగుతూ రాహుల్ నాయకత్వాన్ని బలోపేతం చేయాలన్నది రాజగోపాల్ తొలి ప్రాధాన్యంగా కనిపిస్తోంది. అయితే పార్టీలో జరుగుతున్న పరిణామాలు ఆయనను తీవ్ర అసంతృప్తికి గురిచేస్తున్నట్లు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. పార్టీ కోసం త్యాగాలు చేసిన వారు పక్కకు వెళ్తుండగా, ఎలాంటి త్యాగాలు చేయని వారికి పదవులు దక్కుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. తన పదవి సంగతి కంటే తనను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు న్యాయం చేయించేందుకు పదేపదే అడుక్కోవాల్సిన పరిస్థితి రావడంపైనే ఆయన ఎక్కువగా అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

మంత్రి పదవి విషయం లోనూ రాజగోపాల్ తన అభిప్రాయాన్ని సన్నిహితుల వద్ద స్పష్టంగా చెప్పినట్లు సమాచారం. తనకు మంత్రి పదవి ఇస్తామని స్వయంగా అధిష్ఠానం హామీ ఇచ్చిందని, ఆ పదవి ఇస్తే వ్యక్తిగతంగా తనకంటే పార్టీకే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నట్లు తెలిసింది. ఇవ్వకపోతే అది అధిష్ఠానం ఇష్టమని, పదవుల కోసం తాను ఆరాటపడే వ్యక్తిని కాదని చెప్పినట్లు సమాచారం. తాను ఏంటో మరోసారి నిరూపించుకునేందుక ు సిద్ధమవుతున్నానని కూడా వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది.

హస్తం వద్దంటే.. ప్రత్యామ్నాయం

హస్తం పార్టీలో పరిస్థితులు మారకపోతే ప్రత్యామ్నాయ రాజకీయ మార్గాన్నిఎంచుకునేందుకు కూడా రాజగోపాల్‌రెడ్డి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడే వైఎస్ఆర్‌సీపీ రూపంలో ప్లాన్-బీతెరపైకి వస్తోంది. వైఎస్ఆర్ ఆశయసాధన కోసం అవసరమైతే జగన్‌ను కూడా ఒప్పిస్తానని, రాహుల్‌ను ప్రధానమంత్రిని చేయాలన్న విషయంలో జగన్ సైతం కాదనకపోవచ్చని రాజగోపాల్ తన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలతో తెలంగాణలో వైఎస్ఆర్‌సీపీని మళ్లీ రాజకీయంగా క్రియాశీలం చేసే ఆలోచన ఏమైనా ఉందా అన్న చర్చ మొదలైంది.

పక్కా లెక్కలతో.. అడుగులు

రాజగోపాల్ లెక్కల్లో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ కూడా కీలకంగా కనిపిస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ తీరు మారకపోతే భవిష్యత్ ఎన్నికల్లో ఆశించిన ఎంపీ స్థానాలు రావని, అది రాహుల్‌ను ప్రధానమంత్రిని చేయాలన్న లక్ష్యానికినష్టంచేస్తుందని ఆయన భావిస్తున్నట్లునమాచారం. కేంద్రంలో అధికారం కోసం తెలంగాణ ఎంపీ స్థానాలతో పాటు ఏపీలోని స్థానాలూ కీలకమని, అందుకే రెండు తెలుగు రాష్ట్రాలను కలిపి రాజకీయ వ్యూహం ఉండాలన్నది ఆయన ఆలోచనగా తెలుస్తోంది. వైఎస్ఆర్ చివరి కోరికను నెరవేర్చడమే లక్ష్యమంటూ జగన్ ప్రస్తావన తీసుకురావడం వెనుక కూడా ఇదే లెక్క ఉందా అన్న చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌లో పరిస్థితులు అనుకూలిస్తే ఆ పార్టీలోనే కొనసాగడం, లేదంటే వైఎస్ఆర్ రాజకీయ వారసత్వాన్ని ముందుపెట్టి జగన్‌తో చర్చించి తెలంగాణలో వైఎస్ఆర్‌సీపీకి మళ్లీ వేదిక సిద్ధం చేయడం రాజగోపాల్ ప్లాన్-బీగా కనిపిస్తోందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే ఈ విషయంలో తొందరపడి నిర్ణయం తీసుకోకుండా నవంబర్ వరకు వేచి చూడాలన్నది రాజగోపాల్ ఆలోచనగా తెలుస్తోంది.

అప్పటివరకు కాంగ్రెస్‌లో జరిగే పరిణామాలు, తనకు అధిష్ఠానం ఇచ్చిన హామీ, తన వెంట ఉన్న నేతలు, క్యాడర్‌కు దక్కే ప్రాధాన్యాన్ని పరిశీలించి ఆ తర్వాత కచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడం, తనను నమ్ము కున్న నాయకులు, క్యాడర్‌ను కాపాడుకోవడం.. ఈ రెండు లక్ష్యాల కోసం ఎంతవరకైనా వెళ్లేందుకు సిద్ధమనే సంకేతాలను ఆయన సన్నిహితుల వద్ద ఇచ్చినట్లు తెలుస్తోంది.

బీజేపీలోనూ సముచిత గౌరవం.. అయినా..

తాను కాంగ్రెస్ పార్టీ విధానాలతో విభేదించి బీజేపీ గూటికి వెళ్లానని, ఆ పార్టీలోనూ తనకు సముచిత స్థానం ఇచ్చినట్లు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నట్లు సమాచారం. బీజేపీ అగ్రనేత అమిత్‌షా సైతం తనకు ఎంతో ప్రాధాన్యతనిచ్చారని, ఆ పార్టీలో చేరిన సమయంలో తనకు ఎంతో ఆదరణ లభించిందని, అక్కడే కొనసాగి ఉంటే బీజేపీ తెలంగాణశాఖ బాధ్యతలు,లేదాశాసనసభాపక్షనేతగా,లేదా ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రి అయ్యే అవకాశాలు సైతం ఉండేవని, ఆ స్థాయిలో తనకు అవకాశం కల్పించారని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నట్లు తెలిసింది.

అయినప్పటికీ తనకు అధికారమో, పదవులో ముఖ్యం కాదని భావించి, వైఎస్ఆర్ ఆశయాన్ని నెరవేర్చాలన్న లక్ష్యంతోనే హస్తంగూటికి తిరిగి చేరానని, బీజేపీలో ఉంటే వైఎస్ఆర్ ఆశయసాధన సాధ్యం కాదని, రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలంటే బీజేపీకి ప్రత్యామ్నాయం కావాలన్న ఏకైక ఎజెండాతో తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చానని చెప్పినట్లు తెలుస్తోంది.

అందుకే కాంగ్రెస్‌లోనే తన లక్ష్యాన్ని సాధించేందుకు చివరి వరకు ప్రయత్నించాలన్నది ఆయన ప్లాన్-ఏగా సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో రాజగోపాల్‌కు నవంబర